

ఓడిపోతామన్న అసూయతోనే

వైసీపీ గుండాల దాడులు

వైసీపీ రౌడీల దాడిలో గాయపడిన ప్రజలను పరామర్శించిన సత్యకుమార్ యాదవ్

08



ఉపయోగంలోకి రాని న్యూ బర్న్ వార్డ్

ఏళ్లు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోని వైనం

08



సూర్య

నేటి దినపత్రిక

17వ వసంతంలోకి

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

బుధవారం | 15 మే 2024 | పేజీలు 8


# తాడిపత్రిలో ఆగని రాళ్లదాడి

## ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:**

తాడిపత్రి పట్టణంలో సోమవారం ప్రారంభమైన రాళ్లదాడి మంగళవారం కూడా కొనసాగుతూనే ఉంది. తాడిపత్రి పట్టణంలో మరోసారి వైసిపి, టిడిపి మధ్య రాళ్లదాడి జరిగింది. ఈ దాడిలో సి ఐ మురళీకృష్ణ తలకి గాయాలయ్యాయి. టిడిపి నేత సూర్యముని ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ధర్నా చేశారు. అనంతరం జేసి ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటి వైపు వెళ్తుండగా వైసీపీ కార్యకర్తలు ఎదురుపడటంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో టిడిపి వైసిపి శ్రేణులు రాళ్ల దాడులు చేసుకున్నారు. పోలీసుల రంగ ప్రవేశంతో టియర్ గ్యాస్ ప్రయోగించి ఇరువైపులా చెదరగొట్టారు .ఇటువైపు పెద్దారెడ్డికి అటువైపు చేసి ప్రభాకర్ రెడ్డికి మధ్య ఉన్న కాలేజీ మైదానం రాళ్లదాడికి వేదిక అయింది. టిడిపి, వైసిపి వర్గాలు పరస్పర ం టపాసులు కాలుస్తూ దాడులకు దిగారు. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ బలగాలు రంగ ప్రవేశంతో ఇరువైపు వర్గాలను చెదరగొట్టడంతో సమస్య స్వల్ప సద్దుమణిగింది. సమస్య ఉధృతం కాకుండా ఎస్పీ అమిత్ బర్ధర్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.









# అంతా బాగా కష్టపడ్డారు..

ఇక నుంచే మన బాధ్యత పెరుగుతుంది

**పార్టీ నేతలతో మాజీ మంత్రి పరిటాల సునీత**

**పోలింగ్ సరళి ఎలా ఉంది.. ఎవరెవరు ఎక్కడెక్కడ బాగా పని చేశారు**

**నేతలతో ఆరా తీసిన సునీత**

## పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, వ్యవసాయ క్షేత్రంలో పర్యటిస్తూ బిజీగా సునీత

**రామగిరి మేజర్ న్యూస్ :** ఈ ఎన్నికల్లో అంతా బాగా పని చేశారు.. మనం గెలవబోతున్నాం.. ఇక నుంచే మన బాధ్యత ఇంకా పెరుగుతుంది.. ఇవి మాజీ మంత్రి పరిటాల సునీత అన్న మాటలు. ఉత్కంఠ భరితంగా సాగిన పోలింగ్ సోమవారం అర్ధరాత్రితో ముగిసింది. మంగళవారం ఉదయం సునీత.. కనగానపల్లి మండలం నరసంపల్లి సమీపంలోని వ్యయసాయ క్షేత్రంలో నేతలతో సమావేశమయ్యారు. కాసేపు ఆమె పొలాలన్నీ పరిశీలించిన అనంతరం నాయకులతో సమావేశమయ్యారు. వెంకటాపురం గ్రామంలో రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం అనంతపురం క్యాంపు

మిగతా 4లో



వైసిపి గుండాల దాడులను తిప్పి కొట్టి నిలబడిన

# నా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : అమిలినేని

ప్రజావేదిక కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో అమిలినేని సురేంద్రబాబు

04

# స్ట్రాంగ్ రూములకు చేరిన ఈవీఎంలు

జిల్లాలో సజావుగా ఎన్నికల ప్రక్రియ

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో సోమవారం సాధారణ ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కోసం ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములలో పోల్డ్ ఈవీఎంలను భద్రపరిచి సీలింగ్ వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్)తో కలిసి గుంతకల్లు, తాడిపత్రి, సింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్ అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి

మిగతా 3లో

## స్ట్రాంగ్ రూములకు సీలింగ్ వేసే ప్రక్రియ పూర్తి

**జిల్లా ప్రజలు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు మంచి సహకారం అందించారు**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**





ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిదే

# విజయం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :**

ఈనెల 13న జరిగిన పోలింగ్ కార్యక్రమంలో ఎన్నడూ లేనంతగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని, జూన్ 4న వెలువడనున్న ఫలితాలలో ఎన్ డి ఏ కూటమిదే విజ య మని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగ ళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడు తూ నాలుగేళ్ల తొమ్మిది నెలలుగా వైసీపీ పాల నలో టిడిపి కార్యక ర్తలు, నాయ కులు కష్ట, నష్టాలు ఎదుర్కొ ని వారు చేస్తున్న అన్యాయాలపై పోరాటం చేయడం జరిగింద న్నారు. కార్య కర్తలు కష్టాలు, నష్టాలు ఎదురొడ్డి పోరాడడం జరిగిందని, టిడిపి జెండాను విడవకుండా కార్యకర్తలు, నాయ కులు మోసారని వారందరికీ ధన్యవా దాలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు. సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసు కోకుండా మొక్క వోని ధైర్యంతో ఎన్నికల పోలింగ్ లో భాగస్వా ములైన

మిగతా 2లో



పెద్దమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో సోములదొడ్డి పంచాయతీ నవయుగ కాలనీ నందు పెద్దమ్మ గుడి ఆలయం వద్ద నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మేఘన బాలాజీ వారి పెళ్లి రోజున పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మాలమురలి నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సౌదామణి, అర్చకులు జి. రాజు కాలనీవాసులు భారతి, వరలక్ష్మి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మూరులో ఘనంగా పెద్దమ్మ మారెమ్మల పరుష

శాస్త్రోక్తంగా ముగిసిన యజ్ఞం...

నేడు బోనాల జాతర.. భారీగా తరలిరానున్న జనం



కూడేరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో పెద్దమ్మ.. మారెమ్మల పరుస గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతుంది. మంగళవారం అమ్మవారి దేవాలయంలో శాస్త్రక్తంగా హెూమం, యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ గ్రావించారు. 15వ తేదీ బుధవారం బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు కమ్మూరు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని గ్రామ పెద్దలు తెలిపారు. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పెద్దమ్మ మారెమ్మల ను దర్శించుకుని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిదే విజయం

›› మొదటి పేజీ తరువాయి

నాయకులు కార్యకర్తలకు అభినం దనలు తెలియజేస్తు న్నట్లు చెప్పారు. అలాగే నూతనంగా ఓటు వేసిన ఓటర్లకు కొత్త రకమైన ఆలోచన లతో వారు ఓటింగ్లో పాల్గొన్నారని, వారి ఆశయాలను కూటమి ప్రభుత్వం నెరవేర్చ మని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన పోలీస్ శాఖ అధికా రులకు టీడీపి బీజెపి బీజెపి జనసేన నాయ కులు ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలి యజేస్తున్నట్లు చెప్పారు. కొంతమంది అధికారులు ప్రజా స్వామ్యాన్ని పక్కన పెట్టి అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెట్టిన వారిపై కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. వారు చేసిన సంఘటనలకు మూ ల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిం చారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కొలిమి పాళ్యెంలో తెల్లవారుజాము వరకు పోలింగ్

ఎలక్షన్ కమిషన్ అనుమతితో

మూడు గంటల వరకు జరిగిన పోలింగ్

కుందుర్పి, మేజర్ మేజర్ : సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని కొలిమి పాళ్యెం గ్రామంలో మంగళవారం తెల్లవారు వరకు పోలింగ్ నిర్వహించినట్లు ఎన్నికల సహాయ అధికారి, తహసిల్దార్ హనుమంతు తెలిపారు. కొలిమి పాళ్యెం గ్రామంలోని 206 బూతులో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. అదే సమయంలో బూత్ లో ఉన్న ఈవీఎంలు మొరాయించడంతో అధికారుల సమాచారం మేరకు సంబంధిత టెక్నికల్ అధికారులు ఈవీఎంలు పర్యవేక్షించారు. స్థానిక అధికారుల సమాచారం మేరకు కలెక్టర్ గారిద్వారా ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని తెల్లవారుజామున మూడు గంటల వరకు పోలింగ్ కొనసాగించినట్లు వారు తెలిపారు. ఈ బూతులో 88% ఓటు పోలింగ్ జరిగినట్లు తహసిల్దార్ విలేకరులకు తెలిపారు.



బెలుగుప్ప గ్రామంలో

# ఘనంగా శ్రీ వాసవి జయంతి వేడుకలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో మంగళవారం శ్రీ వాసవి జయంతి వేడుకలు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి అమ్మవారికి ఉదయం అభిషేకాలు నిర్వహించి అనంతరం అమ్మవారి రెండు కళశాలను మహిళలు (భాను ప్రజ్ఞ, సుమ) తల మీద ఉంచుకొని మేళ తాళాలతో ఊరేగింపుగా పురోహితుడు రాంబాబు ఇంటి నుండి శ్రీ వాసవి దేవాలయం వరకు శ్రీ వాసవి మాత ఖడ్గాలను వల్లించుచు మందిరానికి చేరుకోవడం జరిగింది. ఆర్యవైశ్య మహిళలచే పారాయణం, హెూమము మరియు మహా మంగళ హారతి నిర్వహించబడింది. అనంతరం సాయంత్రం శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూలతో అలంకరించిన



వాహనంలో ఉంచి మేళతాళాలతో డప్పులతో పురవీధుల గుండా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఊరేగింపులో పాల్గొని ప్రధాని కాలనీలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు.



# వైఎస్ఆర్సిపి నాయకులపై దాడిని ఖండించిన మండల వైసీపీ నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సోమవారం జరిగిన ఎన్నికలలో వైఎస్ఆర్సీపి నాయకుడు సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, బాబు రెడ్డి, పెద్దన్న పై జరిగిన దాడిని వైఎస్ఆర్సిపి మండల నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఓటమి పాలవుతుందని ఉద్దేశంతో వైసిపి నాయకులపై టిడిపి నాయకులు కార్యకర్తలు దాడులు నిర్వహించారని ఇది పద్ధతి కాదని ఇలాంటి మానుకోవాలని వైఎస్ఆర్సిపి మండల నాయకులు హితవు పలికారు. దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి నాయకులను ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి నాయకుల ఇంటికి పోయి వారిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




బాధితకుటుంబానికి

# న్యాయం చేయండి

ధర్నాకు దిగిన మృతుని

భార్య కుటుంబ సభ్యులు


డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణ సమీపంలోని ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొని 75వీరాపురం గ్రామానికి చెందిన హరిజన రాజన్న మృతి చెందారు. ఇతనితో పాటు భార్యకు తీవ్ర గాయాలు కావడంతో మృతునికి, కుటుంబానికి ఇలాంటి సహకారం అందించకపోవడంతో రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర మృతుని కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. మృతి చెందిన రాజన్న భార్యకు సకాలంలో చికిత్స అందించకపోవడంతో, సమయానికి మృతుని భార్యను మెరుగైన చికిత్స కొరకు సకాలంలో ఆసుపత్రి సిబ్బంది పంపించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మృతుని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నాకు దిగారు. దాదాపుగా గంటసేపు ట్రాఫిక్ నిలిచిపోవడంతో, సమాచారం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని రామలక్ష్మిని, ఆమె కుమారున్ని చికిత్స కొరకు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో ధర్నా విరమించుకున్నారు. మృతుని బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



# రాయదుర్గం నియోజకవర్గంలో 88% పోలింగ్

డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలో 88% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి కరుణ కుమారి తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎక్కువ శాతం పోలింగ్ అయినట్లు తెలిపారు. బొమ్మనహాల్ 86.39, గుమ్మగట్ట 88.50, కనేకల్ 84.81, రాయదుర్గం అర్బన్ 80.54, రాయదుర్గం రూరల్ 88.61,డి హీరేహాళ్ 89.73 పోలింగ్ అయినట్లు తెలిపారు. దాదాపుగా రాయదుర్గం నియోజకవర్గంలో 88% ఓటర్లు ఓటును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపీడీవో అమృత్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సమావేశానికి సంబంధించి వివరాలను ఆయన వెల్లడించారు. మండల వ్యాప్తంగా ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు సమావేశానికి హాజరుకావాలని కోరారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు మండల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు. సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని, సమావేశానికి గైర్హాజరైన అధికారులకు శాఖా పరమైన చర్యలు తప్పవని తెలిపారు.

# టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు అయ్యగార్లపల్లికి అమిలినేని

పెద్ద ఎత్తున ఆహ్వానం పలికిన మహిళలు

శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అయ్యగార్లపల్లి గ్రామానికి అమిలినేని సురేంద్ర బాబు వెళ్లారు. గ్రామంలో చిన్న విందు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆహ్వానం మేరకు విందులో పాల్గొని గ్రామస్తులను పలకరించారు. మొదట్లో మహిళలు అమిలినేనికి ఘన స్వాగతం పలికారు. అమిలినేని సురేంద్ర బాబు తో సెల్ఫీ తీసుకోవడానికి గ్రామస్తులు పోటీ పద్దారు.



## శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రుద్రంపేటలో శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దివి నుంచి భువికి గంగను దించిన మహనీయుడు అపరభగీరథుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఉప్పర కులస్తులు నవీన్ కుమార్, వరదరాజులు, కోదండపాణి, రాము, రామకృష్ణ, చిన్న రాముడు, డీలర్ ప్రసాద్, కిష్టప్ప, ఓం ప్రకాష్, రామాంజనేయులు, ఎర్రిస్వామి, విజయ్, ప్రసాదు, వేణు, ఆనంద్, వారణాసి, చౌడప్ప, ఓబులపతి, వెంకటేశు, రాధాకృష్ణ, కిష్టయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో అత్యధిక ఓటింగ్...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు పోలయ్యాయి. అత్యల్పంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఓట్లు పోల్ కావడం విశేషం. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 261 పోలింగ్ కేంద్రాల్లో 88.889శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల 30వేల 785 మంది ఉండగా, 2లక్షల 5వేల143 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాల్లో కేవలం 65.081 శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,81,214 మంది ఉండగా లక్షా 83వేల18 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. రాయదుర్గం నియోజక వర్గంలో 296 పోలింగ్ కేంద్రాల్లో 85.964శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల64 వేల 352 మంది ఉండగా 2,27,248 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాల్లో 85.781శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,24,335 మంది ఉండగా లక్ష 92 వేల 441 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. తాడిపత్రి నియోజక వర్గంలో 274 పోలింగ్ కేంద్రాల్లో 83.053శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,48,880 మంది ఉండగా 2లక్షల 6 వేల 703 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. సింగనమల అసెంబ్లీ నియోజకవర్గంలో 293 పోలింగ్ కేంద్రాల్లో 82.898 శాతం పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు రెండు లక్షల 47వేల 373 మంది ఉండగా రెండు లక్షల 5 వేల 68 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం లో 276 పోలింగ్ కేంద్రాల్లో 75.308 శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల 70,వేల 648 మంది ఉండగా 2లక్షల 3వేల,820 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. ఈ విదంగా అనంతపురం జిల్లాలో 26 లక్షల 4వేల 352 మంది ఓటర్లు ఉండగా 14,లక్షల23వేల 441 ఓట్లు పోల్ అయ్యాయి. 1955 పోలింగ్ కేంద్రాల్లో 80.53శాతం పోలింగ్ జరిగింది.

## ఓటర్లకు కృతజ్ఞతలు

### హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ



హిందూపురం, మేజర్ న్యూస్ : స్థానిక నియోజకవర్గం ప్రజలకు, ఉమ్మడి కూటమి కుటుంబ సభ్యులకు, అధికారులకు, అనధికారులకు, పోలీసులకు ప్రతి ఒక్కరికి పురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ మంగళవారం కృత్షతలు తెలిపారు. హిందూపురం నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థిగా బాలకృష్ణ అను నేను పోటీలో ఉన్నప్పటి నుండి నేటి వరకు కూడా ప్రజలు చూపించిన అభిమానం మమకారం ఓట్లు వేసి నాకు మద్దతు ఇచ్చిన సహకారం అందించిన నా ప్రజానికానికి నేను సదా కృతజ్ఞుణ్ణి. నాకు అఖండ విజయం అందివ్వాలని శ్రమించిన ఉమ్మడి కూటమి కుటుంబ సభ్యులకు, హృదయపూర్వక ధన్యవాదాలు. మీ రుణం తీర్చుకోలేనిదని, ప్రజాభిష్ట సేవలు చేసే అవకాశం ఆ భగవంతుడు నాకు కల్పించాలని ప్రార్థిస్తున్నాను. ఈ ఎన్నికలు సజావుగా శాంతియుతగా జరిగేందుకు శ్రమించిన రెవెన్యూ పోలీస్ ఇతర విభాగాల అధికారులకు అలాగే మీడియా వారికి అందరికీ హృదయపూర్వక కృతజ్ఞలు. తెలిపారు.





## స్ట్రాంగ్ రూములకు చేరిన ఈవీఎంలు

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.అజయ్ నాథ్ ఝ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పూర్తయి సోమవారం తెల్లవారుజామునకు నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన రిసెప్షన్ కేంద్రాలకు ఈవీఎంలు చేరాయన్నారు. ఇక్కడే స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్, సి.అజయ్ నాథ్ ఝలు స్ట్రాంగ్ రూముల సీలింగ్ ప్రక్రియని పరిశీలించారని, ఇందులో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారన్నారు. స్ట్రాంగ్ రూంలో యంత్రాలు సరిగా ఉన్నాయా అనేది, యంత్రాల సంఖ్యను పరిశీలించారని, ఏ పోలింగ్ కేంద్రానికి ఏ సంఖ్య వెళ్తుంది అనేది ఇంతకుముందు వివరాలు ఇవ్వడం జరిగిందని, దానిని వారు సరిచూసుకున్నారన్నారు. సీలింగ్ ప్రక్రియను చూసుకొని దానిపై వారు సంతకాలు కూడా పెట్టారని, తర్వాత ఎన్నికల పరిశీలకులు ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం స్క్రూటినీ ప్రక్రియను చేశారని, సజావుగా ప్రక్రియ జరిగిందన్నారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు జిల్లా ప్రజలందరూ, ఎన్నికల అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు మంచి సహకారం అందించారన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. చిన్న చిన్న సంఘటనలు జరిగినా పోలింగ్ ప్రక్రియకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది రాలేదని, పోలింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేయడం ద్వారా ఎంతగానో ఉపయోగపడిందని, పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.



జిల్లాలోని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూములలో సీలింగ్ వేసే ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వసంతబాబు, వెన్నలశ్రీను, జి.శ్రీనివాసులరెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్ రెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ఇరుపార్టీల ఘర్షణ దృశ్యాలు





## అంతా బాగా కష్టపడ్డారు..

మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలో పార్టీ నాయకులతో, మహిళా నాయకురాళ్ళతో మాట్లాడారు. గ్రామాల వారిగా పోలింగ్ ఎలా జరిగింది.. ఎక్కడెక్కడ ఎంత ఓటింగ్ జరిగిందన్నది తెలుసుకున్నారు. ఎంత వరకు మెజార్టీ రావచ్చని ఆరా తీశారు. అలాగే నాయకులు ఎక్కడెక్కడ బాగా పని చేశారు.. ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు.. మన కీలకమైన ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నామని.. ఇక నుంచి మన బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. మనం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలతో సమావేశం తర్వాత అనంతపురంలోని తన నివాసంలో మనుమడు పరిటాల రవీంద్ర, మనుమరాలు అమైరా రవీంద్ర తో సరదాగా గడిపారు.

## సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన వారికి అభినందన తెలియజేసిన డా పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గుంతకల్లు నియోజకవర్గంలో ఎన్నికలను సక్రమంగా, సజావుగా, ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా నిర్వహించిన గుంతకల్లు నియోజకవర్గ రెవెన్యూ డిపార్ట్మెంట్ ని, పోలీసు డిపార్ట్మెంట్ ని అభినందిస్తున్నామని టీడీపీ అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఎన్నికలలో పెద్ద ఎత్తున వచ్చి ఓట్లు వేసి ప్రజాస్వామ్య ప్రక్రియని గెలిపించినందుకుగాను ఓటర్లు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు.

## వైసిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం జరిగిన ఎన్నికల కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగ్యస్వాములై చురుకుగా పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి తెలిపారు.

## పయ్యావుల కేశవ్‌కు వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల లో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్వగృహంలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. కేశవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం సమర్పించి శుభాకాంక్షలు తెలిపి ఆయన పట్ల అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రతి ఒక్కరూ ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని కేకు కట్ చేసి గజమాలలతో సత్కరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా యువత కేశవ్ జన్మదిన పురస్కరించుకుని కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులకు పయ్యావుల కేశవ్ అభినందనలు తెలిపారు.







## అట్టహాసంగా ప్రారంభమైన అనంతపూర్ క్రికెట్ లీగ్..

### క్రీడాకారులు ప్రతిభ వెలికి తీసేందుకు దోహదపడతాయి.. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్, ఆర్ డి టి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్థానిక క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అనంతపురం క్రికెట్ లీగ్ వంటి టోర్నీలు ఎంతో దోహదపడతాయని ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్, ఆర్ డి టి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ అన్నారు. మంగళవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో ఏపీఎల్ సీజన్ 2 ను అటహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. జిల్లా లీగ్ టోర్నీలు ఆట ప్రమోషన్స్‌కు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతపూర్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జూన్ 30న ప్రారంభం కానున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే అనంత క్రీడాకారులకు ఈ టోర్నీ దోహదపడుతుందన్నారు. అనంతపురం జిల్లాలో ఆర్డీటీ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమై ఫుట్బాల్, హాకీ, టెన్నిస్, ఆర్చరీ, కబడ్డీ, జూడో తదితర క్రీడలను విస్తరిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ఆరిటి క్రీడా ప్రయాణాన్ని ఆయన గుర్తు చేశారు.

కార్యక్రమంలో ఏడీసీఏ అధ్యక్షుడు పీఎల్ ప్రకాష్ రెడ్డి, సెక్రటరీ, కె.మధు ఆచారి, ఆర్డీటీ డైరెక్టర్ పి.సాయికృష్ణ, ఏడీసీఏ జాయింట్ సెక్రటరీ భీమలింగారెడ్డి, కోశాధికారి షబ్బీర్ అహ్మద్, బీసీసీఐ లెవల్ 2 కోచ్ ఎం. శ్రీవాస్ రెడ్డి, రంజీ ట్రోఫీ మాజీ ప్లేయర్ కేఎస్ షహబుద్దీన్, అనంతపురం. మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.భాస్కర్ రెడ్డి, కార్యదర్శి, టివి చంద్రమోహన్ రెడ్డి, టీమ్ స్పాన్సర్లు డాక్టర్ సుప్రజ, హరీష్ యాదవ్, శ్రీనివాసులు, రామాంజి, కోచ్లు పి.మహేశ్వర్, ఆర్.కుమార్, ఆర్.ప్రవీణ్, షోయబ్, శంకర్ ధావన్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపూర్ ప్రీమియం లీగ్

### ఫ్యామిలీ క్లబ్ జట్టుపై ఇండియన్ సిక్సర్స్ జట్టు విజయం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంత క్రీడా గ్రామం వేదికగా మంగళవారం ప్రారంభమైన అనంతపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో మొదటి మ్యాచ్ ఫ్యామిలీ క్లబ్ వర్సెస్ ఇండియన్ సిక్సర్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన ఫ్యామిలీ క్లబ్ జట్టు మొదట ఫిల్డింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఇండియన్ సిక్సర్స్ జట్టు 4 వికెట్ల కోల్పోయి 194 పరుగులు చేసింది. జట్టులో వీరారెడ్డి 51, వినయ్ కుమార్ 52, రాజశేఖర్ 56 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన ఫ్యామిలీ క్లబ్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 168 మాత్రమే చేసి ఓటమిపాలైంది. జట్లో యోగానంద 92, లక్ష్మీనారాయణ 51 పరుగులు చేశారు. హ్యాట్రిక్ వికెట్లతో కలిపి నాలుగు వికెట్లు పడగొట్టిన హరి శంకర్ రెడ్డి మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు.

### యునైటెడ్ ఛాంపియన్స్ గుత్తి వర్సెస్ అనంత రైజింగ్ స్టార్స్..

యునైటెడ్ చాంపియర్ క్రికెట్ క్లబ్ గుత్తి వర్సెస్ అనంత రైజింగ్ స్టార్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచిన అనంత రైజింగ్ స్టార్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలిత బ్యాటింగ్ చేసిన యునైటెడ్ ఛాంపియన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. జట్టులో రాజకుల్లాయప్ప 47, రోహిత్ రోషన్ 36, అర్జున్ టెండూల్కర్ 35, భువన్ 17 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్కు దిగిన అనంత రైజింగ్ స్టార్స్ జట్టు 18.3 ఓవర్లలో 127 పరుగులకే కుప్పకూలింది. కమిల్ 40, ఎం.కె దత్తారెడ్డి 16, నీలేంద్ర 17 పరుగులు చేశారు. 47 పరుగులు చేసి మూడు వికెట్లు పడగొట్టిన రాజ కుల్లాయప్పకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బుధవారం ఉదయం దినేష్ గ్రాస్టీస్ వర్సెస్ యునైటెడ్ ఛాంపియన్స్, మధ్యాహ్నం ఇండియన్ సిక్సర్స్ వర్సెస్ అనంత రైజింగ్ స్టార్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుందని ఏ డి సి ఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.





### వైసిపి గుండాల దాడులను తిప్పి కొట్టి నిలబడిన

## నా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : అమిలినేని

### ప్రజావేదిక కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో అమిలినేని సురేంద్రబాబు

**సెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణం ప్రజా వేదిక వద్ద కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి వేలాదిగా టిడిపి కార్యకర్తలు, ముఖ్య నాయకులు తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అమిలినేని సురేంద్ర బాబు మాట్లా డుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని, కళ్యాణదుర్గం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతామని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జోలికి వస్తే ఊరుకునేది లేదని సహించేది లేదని తేల్చి చెప్పారు. ఓటమి భయంతోనే వైసిపి దౌర్జన్యాలకు దాడులకు పాల్పడిందని సురేంద్రబాబు అన్నారు. టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసిపీ దాడులకు పాల్పడి వారి ఓటమిని వారు ముందే అంగీకరించారని సురేంద్రబాబు అన్నారు.

వైసిపీ కార్యకర్తలను ఉసిగొల్పి దాడులు చేయడం సరికాదన్నారు పోలీసుల భద్రతా వైఫల్యం తోనే వైసిపి దాడులకు బరితెగించిందని సురేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా కూడా మంచి మెజార్టీతోనే గెలుస్తున్నామని, గెలిచాక ఇచ్చిన ప్రతి హామీని కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న డీలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కుసుమ వారి పల్లి గ్రామానికి చెందిన డీలర్ నాగేంద్ర ఎన్నికల గొడవతో కత్తి పోటుకు గురై అనంతపురం లో చికిత్స పొందుతు న్నారు. మంగళవారం బాధిత డీలర్ ను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పరామర్శిం చారు. వైద్యుల ద్వారా బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసు కోవడం జరిగింది. డీలర్ నాగేంద్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంద ర్భంగా నే మెరుగైన వైద్య చికిత్సలు అందిం చాలని అవసర మైతే సహాయ సహకారాలు అందిం చేందుకు ముందుంటానని బాధితుడి భార్య నాగలక్ష్మి తోఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### – మడకశిర కాంగ్రెస్ అభ్యర్థి కరికెర సుధాకర్



అనంతపురం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా తనను ప్రతి మంచి మనసుతో ఆదరించిన పార్టీ శ్రేణులకు,ప్రతి ఒక్కరికి పేరుపేరున మడకశిర ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి కరికెర సుధాకర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. మడకశిర పట్టణంలోని ఆదిరెడ్డి పాళ్యం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయన మాట్లాడుతూ మళ్ళీ మన మడకశిర పిలుస్తోంది రా కదలి రా అన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందడుగు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను కూడా సిడబ్ల్యూ సి సభ్యులు పెద్దలు మామ రఘువీరారెడ్డి సారథ్యంలో తుచా తప్పకుండా నెరవేరుస్తామని అయన స్పష్టం చేసారు.ఏది ఏమైనను మడకశిర ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మంచి మనసుతో మీ అమూల్యమైన ఓటు వేసివేయించి మీ సేవకుడిగా అవకాశం కల్పించేందుకు తోడ్పాటునందించిన ప్రతి ఒక్కరి ఋణం తీర్చుకుంటానని అయన తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు టీవీఎస్ మంజునాథ్,మందలపల్లి నాగరాజు, లోకేష్, గౌడప్ప,గురుమూర్తి,పార్టీ ప్రతినిధులు సరంగాల నాగరాజు,బయపరెడ్డి,బాబు ప్రసాద సోషల్ మీడియా కన్వీనర్లు కోడిపల్లి మోహన్,వరుణ్ శెట్టి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం పాటుపడిన అందరికీ ధన్యవాదాలు

### – సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి

అనంతపురం , మేజర్ న్యూస్ : గత 60రోజులుగా మడకశిర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ విజయం కోసం నిర్విరామంగా పనిచేసిన పార్టీ కుటుంబ సభ్యులకు,బందు మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాసులకు, యువకులకు, ముఖ్యంగా మడకశిర అభివృద్ధిని కాంక్షించిన అన్నివర్గాల ప్రజలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేసారు.మీ అందరి ఆశీస్సులతో సుధాకర్ విజయం సాధించడం తథ్యమని అయన ధీమా వ్యక్తం చేసారు.ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి సంపూర్ణ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ అడినాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రూ 2లక్షలు రైతు రుణమాఫీ,పేదింటి మహిళకు ఏడాదికి రూ లక్ష నగదు పంపిణి,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని రఘువీరా వివరించారు.







## బిట్ కళాశాలకు చేరుకున్న ఈవిఎంలు..



హిందూపురం, మేజర్ న్యూస్: ఈవియంలు , ఎన్నికల కు సంబంధించి మెటీరియల్స్ ను సంబందితా కౌంటర్ లలో జాగ్రత్తగా అందజ ేయాలని జిల్లా కలెక్టర్, హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి అరుణ్ బాబు పేర్కొన్నారు. సాధా రణ ఎన్నికల 2024 లో బాగంగా సోమ వారం ఉదయం 7 గంటల నుండి సాయం త్రం. 6 గంటల వరకు పోలింగ్ నిర్వహణ పూర్తి అయ్యి తిరిగి హిందూపురం పట్టణం సమీపంలో బిట్ కళాశాలకు స్ట్రాంగ్ రూమ్స్ చేరుకున్న ఈవియంలు. ఈ కళాశా లలో మడకశిర, పెనుగొండ, కదిరి, హిందూ పురం అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెం టుకు సంబంధించిన ఈవీఎంలను వివిధ కౌంటర్లలో ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈవియంలు, ఎన్నికలకు సంబంధించి మెటీరియల్స్ ను సంబందితా కౌంటర్ లలో జాగ్రత్తగా అందజేసి, ఉంచాలని సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, పి ఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.





## మడకశిరలో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తే ఆ పార్టీదే అధికారం..!

### – 87-50 శాతం పోలింగ్ నమోదు




అనంతపురం, మేజర్ న్యూస్ : మడకశిర రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఒకసారి తప్ప మిగతా ప్రతి ఎన్నికల్లో ఇక్కడ ఏ పార్టీకి చెందిన అభ్యర్థి గెలిస్తే అదే పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి రావడం విశేషం.దివంగత ఎమ్మెల్యే వైసి తిమ్మారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు అదే పార్టీ అధికారంలోకి వచ్చింది.మాజీ మంత్రి నరసేగౌడ్ టిడిపి అభ్యర్థిగా గెలిస్తే అప్పుడు టిడిపి అధికారంలోకి రావడం జరిగింది. రఘువీరారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా విజయం సాధిస్తే అప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయం తెల్సిందే. మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి టిడిపి అభ్యర్థిగా గెలిస్తే అప్పుడు కూడా టిడిపి రూలింగ్ కు వచ్చింది. మరొక్కసారి రఘువీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిస్తే అప్పుడు మాత్రం భిన్నంగా టిడిపి అధికారం చేపట్టింది.తిరిగి రఘువీరారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా విజయం సాధిస్తే అప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టింది,మడకశిర ఎస్సీ నియోజకవర్గం తొలిసారిగా కాంగ్రెస్ అభ్యర్థిగా కరికెర సుధాకర్ విజయం సాధిస్తే అప్పుడు ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన విషయం తెల్సిందే.రాష్ట్ర విభజన జరిగిన తొలిసారి టిడిపి అభ్యర్థి మద్దనకుంట ఈరన్న గెలుపొందగా అప్పుడు కూడా టిడిపినే అధికారంలోకి వచ్చింది.2019లో వైసిపి అభ్యర్థిగా డాక్టర్ తిప్పేస్వామి గెలిస్తే రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టిన విషయం తెల్సిందే.ఇప్పుడు 2024 లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి అదే పార్టీ అధికారంలోకి వస్తుందో? లేదా గతంలో ఒకసారి ఎమ్మెల్యే గా గెలిచిన పార్టీ అధికారంలోకి రాలేకపోయిందో అదే సీన్ ఏమైనా ఈ సారికూడా రిపిట్ అవుతుందో ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వేచి చూడాల్సిందే.ఇదిలా ఉండగా 2024 లో మే 13 న సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ 87-50 శాతం పోలింగ్ జరిగిన విషయం తెల్సిందే.మడకశిర నియోజవర్గంలో 2,10,804 ఓట్లకు గాను 1,84,524మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా వాటిలో పురుషులు 93,487,మహిళలు 91,037మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నట్లు మడకశిర ఎన్నికల రిటర్నిగ్ అధికారి తెలిపాడు.ఏది ఏమైనను మడకశిర అభ్యర్థి విజయంనకు ప్రభుత్వ ఏర్పాటుకు ఉన్న అవినబావ సంబంధం ఈ సారి ఏమైతుందో,విజయ లక్ష్మీ ఏ పార్టీ అభ్యర్థిని వారిస్తుందో ఎన్నికల ఫలితాలు వెలువడేవరకు వేచి చూడాల్సిందే.

# ఓటింగ్‌లో ధర్మవరం రికార్డ్

**-నియోజకవర్గంలో 88.83 ఓటింగ్ నమోదు**

**-గతం కంటే 3.24శాతం పెరుగుదల**



**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్రంలోని ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ పరంగా రికార్డును సృష్టించింది. ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 88.83శాతం ఓటర్లు తమ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. గతం తో పోలిస్తే ఈసారి 3.24శాతం అధికంగా పోలైంది. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ధర్మవరంలో అధికంగా పోలింగ్ శాతం నమోదైంది. 2019 ఎన్నికలలో 85.59శాతం మాత్రమే నమోదైంది. ఈసారి నియోజకవర్గ వ్యాప్తంగా 2,45,758 మంది ఓటర్లుం డగా 218 296 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు నియోజకవరంలో అత్యధికంగా ధర్మవరం రూరల్లో 92.71శాతం ఓట్లు నమోదు కాగా, అత్యల్పంగా ముదిగుబ్బ లో 86.99శాతం ఓట్లు నమోదయ్యాయి.

**మండలాల వారీగా ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే**

మండలం-మొత్తం ఓట్లు-పోలైనవి-పోలింగ్ శాతం

ధర్మవరం టౌన్-1,05,386 ఓట్లు ఉండగా 92,790 మంది ఓటును ఉపయోగించు కోవడంతో 88.05 శాతం నమోదయింది.

అలాగేధర్మవరం రూరల్-34,561 ఓట్లుండగా అందులో32,041 మంది ఓటు హక్కును వినియోగించుకోగా ఇక్కడ 92.71 శాతం నమోదయింది.

**బత్తలపల్లిలో**-32.657 ఓటర్లు ఉండగా ఇందులో28,738 మంది ఓటింగ్లో పాల్గొన్నారు ఇక్కడ కూడా 88.00 శాతం ఓటింగ్ నమోదయింది.

ముదిగుబ్బలో 47602 ఓట్లు ఉండగా ఇక్కడ కూడా 41,410 ఓట్లు వినియోగించుకోగా 86.99 శాతం ఓటింగ్ నమోదు కాగలిగింది.

తాడిమర్రిలో 25.552 ఓటర్ ఉండగా ఇందులో23 317 ఓటు వేశారు దీంతో ఇక్కడ91.25 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు

నియోజకవర్గ వ్యాపితంగా 2,45,758 ఓటర్లు ఉండగా 2,18,296 తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఇక్కడ 88.83 శాతం ఓట్లు వేయడం పట్ల రాష్ట్రంలోనే ధర్మవరం ఓటింగ్ పరంగా మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఓటింగ్ శాతం ఏ పార్టీకి లభిస్తుందో కౌంటింగ్ వరకు ఎదురు చూడాల్సిందే.

# టీడీపీ వర్గీయులపై రెచ్చిపోయిన వైసీపీ గుండాలు

**-పోలింగ్ ఏజెంట్గా కూర్చుంటారా అంటూ రాడ్లు, కట్టెలతో దాడులు**

**-టీడీపీ వర్గీయుడు బోయ లింగమయ్యకు తీవ్రగాయాలు, మరో ఆరుగురికి గాయాలు**

**-ధర్మవరంలో డీఎస్పీకార్యాలయం, కళాజ్యోతి సర్కిల్ వద్ద కుటుంబసభ్యులు ఆందోళన**

**-ఓబుళనాయునిపల్లిలో ఉద్రిక్తత**





**ధర్మవరం మేజర్ న్యూస్** మండలంలోని ఓబుళనాయునిపల్లిలో పలుకేసుల్లో ఉన్న నిందితులుగా ఉన్న వైసీపీ గుండాలు అదేగామానికి టీడీపీ వర్గీయులు కూటమి అభ్యర్థి సత్యకుమార్యాదవ్కు ఏజెంట్గా కూర్చున్నారన్న కారణం తో వారి కుటుంబసభ్యులను మంగళవారం ఉదయం గ్రామంలో రాడ్లు, కట్టెలతో దాడులకు తెగబడ్డారు. భాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓబుళనాయునిపల్లిలో బోయసామాజికవర్గానికి చెందిన టీడీపీ వర్గీయులు బోగలింగమయ్య, అతని కుమారుడు బోగ సింహాద్రి కూటమి అభ్యర్థి తరపున పోలింగ్ రోజునా ఏజెంట్గా కూర్చున్నాడు. వీరితోపాటు అదేసామాజికి వర్గానికి చెందిన పలువురు శివ, ఆదిలు కూటమి అభ్యర్థి తరపున విసృ తంగా ప్రచారం చేసి సత్యకుమార్ గెలుపుకోసం శ్రమించారు. దీన్ని జీర్ణించుకోలేని 'పలుకేసుల్లో నిందితులుగా ఆ గ్రామ వైసీపీ గుండాలు గడుపూటి గంగాధర్నాయుడు, ఆదినారాయణ, దాసరిశ్రీనివాసులు, శేషయ్య, కేశన్న, సాకేసోమశేఖర్, గడుపూటినారాయణస్వామి, బాలసాయి, చరణ్కుమార్, అనంతరాయుడు, బాలబొజ్జన్న, ప్రవీణ్నాయక్, అనంతరాముడు కలిసి వచ్చి ఒక్కసారిగా రాళ్లు, రాడ్లుతో టీడీపీ వర్గీయులపై రెచ్చిపోయి దాడులకు తెగబడ్డారు. రేయ్ ఏజెంట్గా నీ కొడుకు కూర్చుంటాడా అంటూ బోయలింగమయ్యపై రాడ్లుతో, కొడవళ్లుతో దాడిచేస్తుండగా అంతలోపే లింగమయ్య కుమారుడు సింహాద్రి, వారి కుటుంబసభ్యులు అక్కడికి రావడంతో అందరిపై దాడిచేసి గాయపరిచారు. ఈ దాడిలో బోయలింగమయ్యకు కాళ్లు, చేతులకు తీవ్రరక్తస్రావమై గాయపడ్డారు. ఆయనతో పాటు సింహాద్రి, పవన్, రాయుడు, సాలమ్మ, రాజు, శివయ్యలతో పాటు మరికొందరు గాయపడ్డారు.బోయసామాజిక వర్గంకు చెందిన వారి ఇళ్లపైకి రాళ్లు విసరడంతో మహిళలు వారు ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. వెంటనే గాయపడిన వారిని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన భాధిత కుటుం బసభ్యులు పెద్దఎత్తున ధర్మవరం డీఎస్పీ కార్యాలయం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ప్రజాస్వామ్యంలో ఏపార్టీకి ఏ వ్యక్తికైనా అనుకూలంగా పనిచేస్తే ఇలాంటి దాడులకు పాల్పడతారంటూ ప్రశ్నించారు. మాకు ఇష్టమైన పార్టీకి ఓటువేసే హక్కులేదా అంటూ ప్రశ్నించారు. దాడిచేసిన వైసీపీ గుండాలు ఎన్నో కేసుల్లో నిందితులుగా ఉన్నారని రౌడీషీట్లు ఉన్నాయని వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డీఎస్పీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి వచ్చి కళాజ్యోతిసర్కిల్లో ఆందోళన చేపట్టడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ నరేంద్ర ఆసుపత్రికి వెళ్లగా భాధితులు జరిగిన విషయాన్ని ఎస్ఐ దృష్టికి తెచ్చి ఫిర్యాదు అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 18న వాసవి జయంతి మహోత్సవ వేడుకలు

**- ఆర్యవైశ్య సంఘం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేపిటి వీధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయములో ఈ నెల 18వ తేదీన అమ్మవారి జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘము, ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 6:30 గంటలకు ప్రధాన కలశములతో పాండురంగ స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ వేడుకల్లో గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, కలశస్థాపన, పంచామృతాభిషేకము, మహిళలచే కలశముల ఊరేగింపు, వాసవి హెూమము, వాసవి మండలి వారిచే వాసవి పాటల ఆలాపన, కుంకుమార్చన, పూర్ణాహుతి, అనంతరం సాయంత్రం ఉయ్యాల ఉత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కావున ఆర్యవైశ్యులందరూ కూడా ఈ జయంతి వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## బాధితుడికి గోనుగుంట్ల ఆర్థిక సాయం



**ధర్మవరం మేజర్ న్యూస్** మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమాని టైలర్ కుల్లాయప్పకు ఆర్థిక సహాయం అందజేశారు.ధర్మవరం పట్టణానికి చెందిన టైలర్ కుళ్లాయప్ప గత నెలలో పావగడకు ద్విచక్ర వాహనంలో వెళుండగా మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగాగాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆయన అబిమాని టైలర్ కుళ్లాయప్పకు రూ.25వేలను ప్రకటిం చారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని గోనుగుంట్ల సూర్యనారాయణ తరపున ఆయన అభిమానులు మంగళవారం బాదితునికి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల అభిమానులు ,చిగిచెర్లఅరవిందరెడ్డి,డిష్రజు, బోడగల గిరిధర్, దుస్సాక్రిష్ణ, చిలకం సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ రహీం, వీరన్న, ఓలేటిమురళి, గంధమనేని నారాయ ణస్వామి, సయ్యద్ బాబయ్య, బొట్టుశీన, ఈశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గోరంట్ల జెడ్పీ బాలుర**

## ఉన్నత పాఠశాల ప్లస్'గా మార్పు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గోరంట్ల 2023 - 24లో ఇటీవల పాస్ అయిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎస్ గోపాల్ శుభవార్త తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ రాబోయే విద్యా సంవత్సరం అనగా 2024 -25 లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గోరంట్ల ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల "ప్లస్" గోరంట్ల గా మార్పు చేస్తూ అనగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 2024 -25 లో ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులను ప్రారంభిస్తూ ప్రతి గ్రూపులో 40 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నది ఆసక్తి ఉన్నటువంటి విద్యార్థులు ముందుగా తమ ఇష్టాన్ని ప్రధానోపాధ్యాయుల ద్వారా ఎ గ్రూపులో చేరుతారో తెలియజేయవలసిందిగా కమిషనర్ విద్యాశాఖ అమరావతి వారు తెలియజేశారన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు తాము చేరబోయే గ్రూపు తెలియజేయవలసిందిగా కోరుతున్నామన్నామని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు 9441388610 సంప్రదించాలన్నారు.

## ఘనంగా భగీరథ జయంతి వేడుకలు




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ భగీరథ సర్కిల్లో శ్రీభగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చుకు న్నారు. మంగళవారం మండలంలోని ఉప్పర సగర కులస్తులు గతంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్దకు చేరు కునే పూల మాలలు వేసి తోరణాలు కట్టి కేక్ కట్ చేసే మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. భగీరథుడు చేసిన సేవా కార్యక్రమాలను సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం సభ్యుల సింగల్ విండో అధ్యక్షులు కొల్లప్ప, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సగర, ఉప్పర కమిటీ సభ్యులు బోరు గోపాల్, రామచంద్ర, గోవిందు, నరసింహులు తదితర ఉప్పర సగర కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త చందా గోవిందప్ప మృతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త, చందా గోవిందప్ప మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా మృతి చెందారు. పట్టణంలో శ్రీ శక్తి సిల్క్ హౌస్ ఫౌండర్ గా ఉంటూ, తన కుటుంబాన్ని పోషించుకునేవారు. అదేవిధంగా సేవా కార్యక్రమంలో భాగంగా ధర్మవరంలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘానికి తొలుత అధ్యక్షులుగా సేవలు అందిస్తూ, మంచి గుర్తింపు పొందారు. అదేవిధంగా సోమందేపల్లి లో ప్రెసిడెంట్ గా ఉంటూ, తిరిగి ధర్మవరంలో సిరపడ్డారు. చందా గోవిందప్ప అనారోగ్యంతో మృతి చెందడం పట్ల పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, తొగట వీర క్షత్రియ సంఘం కమిటీ వారు వీరి మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.



## బ్యాంకు ఖాతాలో నగదు మాయం

### – ఐఎంపిఎస్ పేరుతో స్వాహా

నల్లమాడ,మేజర్ న్యూస్ : తమ అవసరాల కోసం ప్రజలు బ్యాంకుల్లో ఖాతాలు ఓపెన్ చేసి అందులో డబ్బును దాచుకుంటున్నారు. అయితే సైబర్ నేరగాళ్ల స్వాహాతో లబోదిబో. మంటూ వాపోతున్న వైనం కొనసాగుతోంది. దీనితో బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటే భద్రం లేదన్న ఆందోళనను ఖాతాదారులు వ్యక్తం చేస్తున్న విధానం మం డలంలో కొనసాగు తోంది. వివరాల్లోకి వెళితే... సైబర్ నేరగాల ఉచ్చు లో ఎవరో ఒకరు మోస పోతున్న విధానం ప్రతిరోజు కొనసాగు తూనే ఉంది. ఈ క్రమంలోనే నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాల ఆనంద్ కుమార్ రెడ్డిపల్లి నల్లమాడ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులలో 910 90 246441 ఖాతాలలో 35,800 విత్ డ్రా అయినట్లు తెలు సుకొని లబోది బోమంటున్నాడు. ఇదే విషయంపై బ్యాంక్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఖాతా నుండి డబ్బు మాయ మైన విషయాన్ని పోలీసులు అధికా రులకు ఫిర్యాదు చేయ దం జరిగింద న్నారు. తన ఖాతా నందు డబ్బులు డ్రా అయిన విషయాన్ని ఆలస్యంగా తెలుసు కొన్నట్లు తెలిపారు. తన అకౌంట్ నుంచి డబ్బులు డ్రా చేసిన వారిని గుర్తించి ఏం చేయాలని కోరారు. అంతేకాకుండా 302052 400380 ఖాతా నుంచి సైతం డబ్బులు మాయమైనట్లు బాధి తులు వాపోయాడు. అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రంలో రెండవసారి అధికారం వైఎస్ఆర్సిపిదే




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి రెండోసారి అఖండ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పైన నరసింహయ్య, అనంతపురం ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో వారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఈనెల 13న పోలింగ్ జరిగిన తీరే నిదర్శనం అన్నారు. రాత్రి 9, 10 గంటల వరకు కూడా పోలింగ్ కేంద్రాలలో మహిళలు, ప్రజలు బారులు తీరి ఓట్లు వేశారన్నారు. జగన్ పాలన పై సంతృప్తితో మహిళలు ,వృద్ధులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓట్లు వేశారని తెలిపారు. పోలింగ్ శాతం పెరగడంతో వైసీపీ అధికారంలోకి వస్తుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి సీఎంగా బాధ్యతలు చేపడతారని తెలిపారు. పోలింగ్ లో వైఎస్ఆర్సిపి గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన వైసిపి నాయకులు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు పెన్నోబిలేసు, తాడిపత్రి వైసిపి నాయకులు హరీష్ పాల్గొన్నారు.

## ఏపీఆర్డీసి ప్రవేశానికి విద్యార్థి యశ్వంత్ ఎంపిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 మంగళగిరి ద్వారా విడు దల చేసిన ఫలితాల్లో మండలం లోని తుమ్మల కుంట్ల పల్లి పంచాయతీ ఎగు వ చెర్లోపల్లి గ్రామానికి చెందిన యరమనేని రామకృష్ణ, ఇందిరమ్మ దంపతుల కుమారుడు యశ్వంత్ నాయుడు 66వ రాంక్, 76 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఏప్రిల్ 25న ఏపీఆర్డీసి ప్రవేశానికి పరీక్షలు నిర్వహించగా, మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో యరమనేని విద్యార్థి యశ్వంత్ నాయుడు (బీకాం) ప్రతిభతో ఎంపికైన సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి యశ్వంత్ నాయుడు అమడగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సిఈసి గ్రూపులో 875 మార్కు లు సాధించి కళాశా లలో ద్వితీయ స్థానం లో నిలిచారు. ఏపీఆర్డీసి ప్రవేశానికి ఎంపికపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు.



# కుక్కలు బాబోయ్.. కుక్కలు..

### – బెంబేలెత్తుతున్న పట్టణవాసులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలో వీధి కుక్కల సంచారం పెరిగిపో వడంతో పట్టణవా సులు బెంబేలెత్తి పోతున్నారు. వీధుల్లో కుక్కల సంచారం కారణంగా చిన్నపిల్లలు ఇళ్లలో నుండి బయటకు రావాలంటే ఇక్కడ కాటేస్తాయని తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు. ప్రధానంగా పట్టణం లోని ఇక్బాల్ రోడ్డు, అడపాల వీధి, రాయచోటి రోడ్డు, హిందూపూర్ క్రాస్ ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నట్లు పట్టణ వాసులు పేర్కొంటు న్నారు. మరి ముఖ్యంగా చికెన్ సెంటర్ల వద్ద ఈ కుక్కల బెడద మరింత ఎక్కువైందని నిర్వా హకులు పేర్కొంటు న్నారు. వీధి కుక్కలు ఎక్కువవుతున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టి వేయడం లేదని.. దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. పట్టణ వాసులు కుక్క కాటుకు గురి కాకముందే మున్సిపల్ పాలకులు అధికారులు సిబ్బంది స్పందించి


కుక్కల్ని పట్టివేయాలని పట్టణ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# రాత్రింబవళ్లు వెలుగులు..

కదిరి, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని జగనన్న కాలనీలో ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు రాత్రింబవళ్లు అన్న తేడా లేకుండా వెలుగు తున్నాయి. దాదాపు 100కు పైగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని ప్రతి స్తంభానికి వీధిలైటు వేయడం జరిగింద న్నారు.
అవసరం లేకున్నా పగలు వీధిలైట్లు వెలుగుతు న్నాయని, విద్యుత్ వర్కర్ ని ఏర్పాటుచేసిన అతను అటువైపు కన్నెత్తి



చూడటం లేదని ఆ కాలనీలో నివసిస్తున్న వారు వాపోతున్నారు. కనీసం విద్యుత్ స్తంభానికి ఆఫ్ అన్ చేస్తే విద్యుత్ లైట్లు పగలు ఆఫ్ చేసుకుం టామని ఇలా వీధి దీపాలు వెలగడం వల్ల విద్యుత్ బిల్లులు మున్సిపాలిటీకి భారంగా మారుతాయి అని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పగటిపూట వీధిలైట్లు ఆఫ్ చేసేలా చర్యలు చేపట్టాలని జగనన్న కాలనీవాసులు కోరుతున్నారు.

## భారీగా పోలైన ఓట్లు

నల్లమాడ, మేజర్ న్యూస్ :సార్వత్రిక ఎన్నికల్లో నిన్న జరిగిన పోలింగ్ లో మండల వ్యాప్తంగా 87.04 నాలుగు శాతం ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికలకు భిన్నం గా 2024 సంవత్స రంలో ఓటర్ల చైతన్య రావడంతో భారీగా పట్టణాలు, నగరాల నుంచి వలస వెళ్లిన వారు తిరిగి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 33, 582 కాగా పురుషులు 14678 మంది ఓట్లు వేశారు. అదేవిధంగా మహిళలు 14 5 52 మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఈ క్రమంలో అత్యధికంగా ఓట్లు పోల్ కావడంతో మా పార్టీకి మెజార్టీ వస్తుందన్న ధీమా ఆయా పార్టీల నాయకులు వ్యక్తం చేస్తున్నారు. మండల ఓటర్లలో ఎన్నడూ లేని విధంగా ఓటర్ల చైతన్యం రావడం విశేషం. మా పార్టీ గెలుపు అంటే మా పార్టీ గెలుపని నాయకులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. జూన్ 4న వెలువడే ఫలితాలతో ఏ పార్టీ గెలుపొందుతుందో అంతవరకు వేచి చూడాలి మరి.

## అదుపుతప్పి మురుగు కాల్వలోకి పడ్డ కారు..



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని సైదాపురం ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న మురుగునీటి కాలువ లోకి మంగళవారం ఓ కారు అదుపు దప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ కి ఎలాంటి గాయాలు కాలేదని చుట్టుపక్కల వాసులు తెలిపారు. కారు వేగంగా నడపడం ద్వారా డ్రైవర్ కంట్రోల్ చేయలేక బోల్తా పడినట్లు ఆ ప్రాంతవాసం తెలిపారు.

# చికిత్స పొందుతున్న డీలర్‌ను పరామర్శించిన నాయకులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కుసుమవారిపల్లి గ్రామ డీలర్ నాగేంద్ర (ఇంద్రప్ప) పై పాత కక్షలు మనస్సులో పెట్టుకొని టీడీపీ కార్యకర్త రంగప్ప అనే వ్యక్తి ప్లాన్ గా వచ్చి గొడవ పెట్టుకుని తన తో పాటు తీసుకొని వచ్చిన కత్తి తో డీలర్‌ను పొడవడం జరిగిం ది. ఎన్నికల గొడవల్లో కత్తిపోటుకు గురైన డీలర్ నాగేంద్ర అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చేయడం జరిగింది. మంగళవారం చికిత్స పొందుతున్న డీలర్ ని కొండకమర్ల గ్రామ వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డి , జగన్ మోహన్ చౌదరి, నిస్సార్ అహ్మద్ , జయపాల్ రెడ్డి , వెంక ట నారాయణ, డీలర్ బాబ్జాన్, మధుసూదన్ రెడ్డి(నవాబుకోట), డీలర్ గంగులప్ప, బోనాల దస్తగిరి తో పాటు బత్తల భాస్కర్



పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఉపయోగంలోకి రాని న్యూ బర్న్స్ వార్డ్

## – ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని వైనం – పట్టించుకోని అధికారులు – ముందుకు సాగని పనులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం తాండవి స్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత రెండేళ్ల క్రితమే పూర్తయిన బిల్డింగ్ ఇప్పటికీ ప్రారభానికి నోచుకోకుండా దిష్టిబొమ్మలా తయారైంది. అధికారుల నిర్లక్ష్యం అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న తీరుగా వ్యవహారం మారింది. లక్షలు వెచ్చించి న్యూ బర్న్స్ వార్డ్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. గత ఏడాది రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వచ్చినప్పుడు ఉన్న అంశాన్ని ఆమెకు తెలియజేశారు. ప్రజల ఉపయోగార్ధం దానిని వినియోగములకు తీసుకురావాలని ఆమె ఆదేశాలు కూడా జారీ చేశారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పూర్తయిన బిల్డింగ్ను కనీసం ప్రారంభానికి నోచుకోకుండా ఆసుపత్రిలో దిష్టిబొమ్మలా తయారు చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి అర్థం పట్టేలా ఆసుపత్రిలో వ్యవహారాలు కొనసాగుతున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుబాటులో ఉన్న వాటిని వినియోగించుకునేందుకు కూడా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి అత్యాధునికమైన వైద్య సదుపాయాలతో కూడిన కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అది ప్రారంభానికి నోచుకోకపోవడంతో చాలీచాలని వైద్య పరిస్థితులలోనే ఇక్కడ వైద్యం నయం కాకపోవడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సంఘటనలు పెద్ద ఎత్తున నమోదవుతున్నాయి. దీనికి సంబంధించి జిల్లా కు చెందిన ఓ ప్రముఖ పరిశ్రమ వేత్తలు అత్యాధునికమైన వైద్య సేవలను అందించే దిశగా దానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ముందుకు వచ్చారు. కానీ వాటిని అందుకునేందుకు అధికారులు సుముఖత చూపలేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిలో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలనా లేక అలాగే వదిలేయాలని అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# ఓడిపోతామన్న అసూయతోనే వైసీపీ గుండాల దాడులు

– కేతిరెడ్డి దౌర్జన్యాలకు ముగింపు పలకడానికే నేను వచ్చా..

–వైసీపీ రౌడీల దాడిలో గాయపడిన ప్రజలను పరామర్శించిన సత్యకుమార్ యాదవ్



ధర్మవరం మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ప్రజలు కేతిరెడ్డికి వ్యతిరేకంగా ఓటేయడంతో తన ఓటమిని జీర్ణించుకోలేక ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాడని ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఓబుల నాయన పల్లి, చిన్నూరు బత్తలపల్లి గ్రామస్తులపై మంగళవారం వైసీపీ గుండాలు దాడి చేయడంతో పలువురు గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సత్యకుమార్ యాదవ్ పరామర్శించారు. ధర్మవరంలో కేతిరెడ్డి రౌడీయిజానికి పతనం ప్రారంభమైందని, ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేసి ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ధర్మవరంలో తన అధ్యాయం ముగుస్తుందని తెలుసుకున్న కేతిరెడ్డి ఇలా ప్రజలపై దాడులు చేయిస్తూ తన అక్కసును వెళ్లగక్కుతున్నాడని చెప్పారు. ధర్మవరం వాసులు ఎవరు ఇకమీదట భయపడాల్సిన అవసరం లేదని, కేతిరెడ్డి రౌడీ రాజ్యానికి ముగింపు పలకడానికే తాను ఇక్కడికి వచ్చానని, అధికారంలోకి రాగానే కేతిరెడ్డి అరాచకాలకు ఫుల్ స్టాప్ పెడతానన్నారు. వైసిపి గూండాలకు గడ్డుకాలం రాబోతోందని, ప్రజల జోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని హెచ్చరించారు.

# రేపు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి పల్లె సమీక్ష



పుట్టపర్తి మేజర్ న్యూస్: సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని మండ లాలలో కల తెలుగుదేశం పార్టీ నాయకులతో బుధవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమడగూరు, ఓబుల దేవర చెరువు, నల్లమాడ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, యూనిట్ ఇన్చార్జిలు, రెస్టారెంట్ ఇన్చార్జిలతో పాటు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొ న్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి అర్బన్ మరియు రూరల్ మండలాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వైసిపి నాయకులపై దాడి దుర్మార్గం

## – వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి ఎం. శంకరనారాయణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎస్సీ ఆదినారా యణ పై టిడిపి నాయకులు దాడి చేయడం దుర్మార్గమని అనంతపురం వైఎస్ఆర్ సిపి పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ విమర్శించారు.టిడిపి నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఆదినారాయణ అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించడం జరిగింది.సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదినారా యణని ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ పరామర్శించడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు ఓటమి భయంతోనే ఈ విధంగా వైఎస్ఆర్ సిపి నాయకులు పై దాడులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టి కృషితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల సహకారంతో మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆయన తెలియ జేశారు. ఇలాంటి దాడులకు వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలు భయపడరని రాష్ట్ర ప్రజలే టిడిపి పార్టీకి తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు.ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

